క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



ఆత్మకూరు(ఎం) : క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలండర్‌ను ఇన్‌చార్జ్ తహసీల్దార్ పార్థసింహ రెడ్డి , ఎంపీడీఓ ఎండి నిరంజన్, డిప్యూటీ తహసీల్దార్ షఫీయోద్దీన్, ఆర్ఐ చిప్పలపల్లి యాదగిరి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి దొడ్డి స్వామి, టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు దర్శనం వెంకన్న, ప్రధాన కార్యదర్శి జూకంటి కరుణాకర్, ఉపాధ్యక్షుడు వెలిమినేటి సోమయ్య, ఉపాధ్యాయులు రాఘవరపు రాజు, ముత్యం అశోక్ పాల్గొన్నారు.

యాదవ హక్కుల పోరాట సమితి కార్యదర్శిగా నరేందర్



నరేందర్

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన గొర్ల నరేందర్‌ను యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కుల రామ్‌యాదవ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ యాదవుల హక్కుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

వీఆర్ఏలకు ఐడీకార్డుల జారీపై హర్షం

మోత్కూరు : గ్రామ రెవెన్యూ సహాయకులకు (వీఆర్ఏ) ఉద్యోగ ఐడీకార్డులు ప్రభుత్వం జారీ చేయడం పట్ల వీఆర్ఏల హక్కుల సాధన సమితి రాష్ట్ర కోచైర్మన్ దాసరి వీరన్న హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వీఆర్ఏలు 5నెలలుగా వేతనాలు అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగానే తక్షణమే స్పందించి ఐడీకార్డులు జారీ చేయించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వీఆర్ఏల వ్యవస్థను పునర్‌వ్యవస్థీకరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

రవ్వ వేణుకు నివాళి



నివాళులర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

మోత్కూరు : యాదాద్రి భువనగిరి జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడు రవ్వ వేణు మృతికి సంతాపం తెలుపుతూ మంగళవారం మున్సిపల్ కేంద్రంలో ఫొటో వీడియో గ్రాఫర్స్ నాయకులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వేణు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు చీమల వీరస్వామి, చేపూరి అనిల్, గుండు శ్రీను, ఎండీ జిక్కి, గొడిశాల రమేష్, పెండ్యెం మహేష్, కోమటి జనార్దన్, మహ్మద్‌షాకీర్, పందుల ప్రవీణ్, కూరెళ్ల విష్ణు, ఎండీ జలాల్, మందుల సురేష్, మహేష్, శేఖరాచారి, పుల్కరం వేణు, జటంగి ప్రవీణ్, అస్లాం, రాజశేఖర్, రషీద్ పాల్గొన్నారు.

ఏబీ బర్ధన్ వర్ధంతి



నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

భువనగిరిటౌన్ : పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏబీ బర్ధన్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, మండల కమిటీ సభ్యులు రాములు, మరిపెల్లి రాజమణి, ఎల్లమ్మ, లక్ష్మీనరసమ్మ, దడిపే ఎల్లమ్మ,, పెద్దలక్ష్మి, ఎల్లయ్య పాల్గొన్నారు.

అధికారులకు సన్మానం



అదనపు కలెక్టర్ భాస్కర్‌రావును సన్మానిస్తున్న రేషన్ డీలర్లు

భువనగిరిటౌన్ : రేషన్ డీలర్ల సంఘం సభ్యులు మంగళవారం అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, డీఎస్ఓ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓ అమరేందర్‌ను, ఉద్యోగ సంఘాల జేఏసీ జిల్లా కార్యదర్శి ఉపేందర్‌రెడ్డిని వేర్వేరుగా కలిసి సన్మానించారు. నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు స్వామి, మహేష్, పోశయ్య, శివయ్య, శ్రీనివాస్, శ్రీనివాస్, యుగందర్, అశోక్, రమేష్, నారాయణరెడ్డి, మల్లయ్య పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాల అభివృద్ధే ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఆత్మకూరు (ఎం) : మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



బీబీనగర్: దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు



రామన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



చౌటుప్పల్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ జగన్నాథరావు

ఆత్మకూరు(ఎం): అట్టడుగు వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆత్మకూరు(ఎం) మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామాలకు బస్సు సౌకర్యం కోసం ఇటీవల ఆర్టీసీకి 1050బస్సులు సమకూర్చినట్లు, అందులో యాదగిరిగుట్ట డిపోకు 20 బస్సులు వచ్చే విధంగా చూస్తానని తెలిపారు. సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సీహెచ్ కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి రాజారాం, ఎంపీపీ తండ మంగమ్మ, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ యాస కవిత, ఉప సర్పంచ్ నవ్య, తహసీల్దార్ పార్థసింహారెడ్డి, ఎంపీడీఓ నిరంజన్, ఏఈ ప్రభాకర్‌రెడ్డి, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, ఎంపీఓ పద్మావతి తదితరులు పాల్గొన్నారు. కాగా.. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులకు మాత్రమే మాట్లాడటానికి అవకాశం ఇచ్చారని, అఖిలపక్ష నాయకులకు ఇవ్వలేదని, సమస్యలు చెప్పుకోడానికి అవకాశం ఇవ్వనప్పుడు తమను ఎందుకు పిలిచారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ ప్రశ్నించారు. దీంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు జోక్యం చేసుకుని బీఆర్ఎస్ నాయకులను అక్కడి నుంచి పంపించి వేశారు.

ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

రాజాపేట : ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం మండలంలోని చల్లూరు, బొందుగుల గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి పద్మావతి, తహసీల్దార్ దామోదర్, సర్పంచ్ వంచ వీరారెడ్డి, ఉప సర్పంచ్ బింగి శ్రీనివాస్, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఎంపీఓ దినకర్, ఏఓ మాధవి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలతో పేదలకు మేలు

బీబీనగర్: ఆరు గ్యారంటీలతో పేదలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో పేదలకు సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడ్డారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్ గౌడ్, సర్పంచ్ భాగ్యలక్ష్మీశ్రీనివాస్, ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి, భార్గవ్, డీఆర్‌డీఏ నాగిరెడ్డి, స్పెషల్ అధికారి అన్నపూర్ణ, తహసీల్దార్ శ్రీదర్, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ స్వాతి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను చేరవేయాలి

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలకు అండగా ఉంటూ ప్రభుత్వ పథకాలను చేరవేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. బీబీనగర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు . అంతకు ముందు పడమటిసోమారం గ్రామంలో లింగబస్వేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో సురకంటి సత్తిరెడ్డి, పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి నరేందర్ రెడ్డి, గడ్డం బాల్‌రెడ్డి, బాలకృష్ణగౌడ్, పెంటయ్య, బస్వయ్య పాల్గొన్నారు.

ప్రజా పాలనను పకడ్బందీగా నిర్వహించాలి

భువనగిరి : ప్రజా పాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని 14వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దరఖాస్తు దారులకు ఎలాంటి సందేహాలున్న అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. అలాగే 2వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి దరఖాస్తులు స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్డీఓ అమరేందర్, మున్సిపల్ ఆంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు జిట్టా వేణుగోపాల్‌రెడ్డి, అంజమ్మ, నజీమా, నస్రీన్‌సలావుద్దీన్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: ప్రజా పాలనను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్, మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, తహసీల్దార్ దేశ్యనాయక్, సర్పంచ్ వనిత, వార్డు మెంబర్ల వెంకటేశ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ప్రజా పాలనను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట, మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో మంగళవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో తుంగతర్తి నియోజకవర్గ సీపీఓ మన్యానాయక్, స్పెషల్ ఆఫీసర్ కృష్ణ, ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్ శేషగిరిరావు, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ :మండలంలోని బొల్లెపల్లి, రెడ్డినాయక్ తండా, పచ్చర్లబోడు తండా గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్ రావు, ఎంపీడీఓ నరేందర్ రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, సర్పంచ్ మంజీ నాయక్, మద్దిబుచ్చిరెడ్డి, కున్సోతు రెడ్డి నాయక్, ఎంపీటీసీలు చంద్రకళ, సుజాత, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీలో 3వ వార్డులో మంగళవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్: ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. మంగళవారం మండలంలోని చొల్లేరు, మహబూబ్‌పేట, మర్రిగూడెం గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, స్వరూప, గడ్డం యాదయ్య, ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, ఎంపీడీవో ప్రభాకర్ రెడ్డి, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపీవో చంద్రశేఖర్, డీటీ నర్సింగరావు, ఏఓ రాజేష్ కుమార్, ఆర్ఐ విజయసింహారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని జూలూరు, జిబ్లక్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి విద్యాసాగర్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, తహసిల్దార్ వీరాభాయి, ఎంపీడీఓ బాలశంకర్, సర్పంచులు యాకరి రేణుక నర్సింగ్‌రావు, చిన్నలచ్చి లింగస్వామి, ఎంపీటీసీ శంకరమ్మకిష్టయ్య, హంస బాలరాజు, ఆర్ల లింగస్వామి, పీఆర్ ఏఈ వెంకటేశం పాల్గొన్నారు. మున్సిపాలిటీలోని 4, 12వ వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రత్యేకాధికారి దేవ్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, దేవరాయ కుమార్, ఏఓ ఏజాజ్ అలీఖాన్, మేనేజర్ శ్రీనివాసస్వామి, సైదిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, గునిగంటి రమేశ్, బిజిలి కుమార్, నోముల గణేశ్, వేముల ఆనంద్, పెండెం కైలాసం పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ప్రజా పాలన గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రౌండ్ వాటర్ డీడీ, మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్ అన్నారు. మండలంలోని సోలీపేట్, హాజీపూర్, మల్యాల, పిల్లిగుండ్ల తండా, మర్యాల గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, ఎంపీడీఓ సరిత, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, డీటీ రామానుజచార్యులు, ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి, విజయరామరావు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు తిర్మల కవితా వెంకటేష్‌గౌడ్, కుర్మిండ్ల దామోధర్ గౌడ్, పూడూరు నవీన్ గౌడ్, బిట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని సుద్దాల, అనంతారం గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బి.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ జి.శ్రీనివాసులు, ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, ఏఓ లావణ్య, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు షమీమ్, యాకుపాషాబేగం, ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు, ఏఈలు దామోదర్, పరమేశ్వర్, శశిధర్ నాయక్, భరత్, ఎంఆర్ఐ వెంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు తుమ్మ డెన్నిస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆలేరురూరల్: ఆలేరు మున్సిపాలిటీలో 5వ, 9వ వార్డుల్లో మండల పరిధిలోని కొలనుపాక, రాఘవాపురం గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ పి.చక్రపాణి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, రామ్‌ప్రసాద్, రాములు, వెంకటేష్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని మాటూర్, నాంచారిపేట గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిరసత్యనారాయణ రెడ్డి, ఎంపీడీఓ వీరస్వామి, తహసీల్దార్ శాంతిలాల్, సంజీవరెడ్డి, సర్పంచ్‌లు పైళ్ల వినోదసుధాకర్‌రెడ్డి, పోతిరెడ్డి స్వప్నస్కైలాబ్‌రెడ్డి, నెమ్మాణి సుబ్రహ్మణ్యం, పైళ్ల విఠల్‌రెడ్డి, సిద్దులు, కిషన్, నరేష్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చౌటుప్పల్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారంటీ పథకాలలో భాగంగా ప్రజలంతా తమ అర్హత మేరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సర్పంచ్ ముద్దం సుమిత్ర సత్తయ్య, ఏఓ ముత్యాల నాగరాజు పాల్గొన్నారు. అదే విధంగా ఎల్లంబావిలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం కొండయ్య, ఎంపీటీసీ జెల్ల ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం దుబ్బాక గ్రామంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదే విధంగా లక్ష్మాపురం, కొత్తగూడెం, మునిపంపుల గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పున్న లక్ష్మీజగన్మోహన్, తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, ఎంపీడీఓ జి.జలేందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచ్‌లు నీల జయలక్ష్మీ, ఉప్పు ప్రకాష్, యాదాసు కవిత, చిల్లర కైలాసం, గుత్తా నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు మడూరి జ్యోతీ, గాదె పారిజాత, గుండాల సతీష్, మేకల మల్లయ్య, బత్తుల క్రిష్ణగౌడ్, ఏఈలు ప్రశాంత్, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రజాపాలన గ్రామ సభల్లో అన్ని వసతులు కల్పించాలి ఆర్డీఓ జగన్నాథరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో నిర్వహించిన గ్రామసభను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సోలిపురం భాస్కర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం

రామన్నపేట : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండలంలోని దుబ్బాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి కష్టపడిన ప్రతీ కార్యకర్తకు సముచితస్థానం, గౌరవం ఉంటుందనానరు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లోనూ పార్టీ గెలుపుకోసం కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జినుకల ప్రభాకర్, గంగుల వెంకటరాజిరెడ్డి, పున్న రమేష్, ఎండీ రెహాన్, మడూరి జ్యోతీరామచందర్‌రావు, గుత్తా నర్సింహారెడ్డి, వనం చంద్రశేఖర్, పృథ్వీరాజ్, మేకల మల్లయ్య, నర్సింహ, సతీష్, గట్టు యాదయ్య, జనార్దన్‌రెడ్డి, నర్సింహ, నరేందర్ పాల్గొన్నారు.

ముస్త్యాలపల్లి బస్టాండ్ వద్ద బస్సులు ఆపాలని వినతి

భువనగిరి రూరల్ : మండలంలోని ముస్త్యాలపల్లి బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సులను ఆపాలి సీపీఎం నాయకులు మంగళవారం ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ మాట్లాడుతూ.. ముస్త్యాలపల్లి బస్టాప్ దగ్గర బస్సులు ఆపకపోవడంతో ప్రజలు, విద్యార్థులు తీవ్రఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే తగిన చర్యలు తీసుకొని అన్ని బస్సులను ప్రతి బస్టాప్ వద్ద నిలిపే విధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో కళ్యాణ్, లక్ష్మీనరసయ్య, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి బహూకరణ

భువనగిరి : పట్టణంలోని భాగాయత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు మంగళవారం రిటైర్డ్ ఉపాధ్యాయుడు వెల్లంకి పురుషోత్తంరెడ్డి క్రీడా సామగ్రిని బహూకరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, అనందం, సోమనర్సయ్య పాల్గొన్నారు.

సర్పంచ్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మల్లాపురం గ్రామ సర్పంచ్ కర్రె వెంకటయ్యపై ఆ గ్రామ మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ మంగళవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పబ్లిక్ రహదారిని ఆక్రమించి పక్కా ఆర్‌సీసీ భవనాన్ని నిర్మించి రైతు వేదికగా చిత్రీకరించి ప్రజలను మోసం చేస్తున్నారని, అధికార దుర్వినియోగం చేసిన సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రహదారి పనుల అడ్డగింత

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల క్రాస్‌రోడ్డు వద్ద జరుగుతున్న గౌరెల్లి – భద్రాచలం జాతీయ రహదారి పనులను మంగళవారం గ్రామ రైతులు అడ్డుకున్నారు. తమ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లకుండా కందకాలు తవ్వుతుండడంతో ఎలా వెళ్లాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేసిన తర్వాతే పనులు చేపట్టాలని ఉన్నతాధికారులను కోరారు. కార్యక్రమంలో రైతులు బంగారు ప్రభాకర్, కురుమేటి విక్రమ్, గిరగాని శ్రీను, గుండా రాములు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : విశ్వకర్మ యోజనను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు దోర్నాల సత్యనారాయణ అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం పేర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కార్యదర్శి చింతల రామకృష్ణ, చౌదరిమెట్టు భిక్షపతి, మూటపురం రవి, గొలనుకొండ ప్రభాకర్, ఇటమోని బాలయ్య పలువురు ఆనయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రాజాపేట : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు అనంతరం నిర్వహించిన అభినందన సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పనిసరిగా అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు అండెం సంజీవరెడ్డి, ఎంపీపీ చిర్ర శ్రీశైలం, మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు పెంటయ్య గౌడ్, సురేందర్ రెడ్డి, సిలివేరు బాలరాజు గౌడ్, నాగిర్తి రాజిరెడ్డి, బొంత సుధాకర్, ఇంజ నరేష్, బల్ల యాదేష్, బింగి రమేష్, రాంజీ నాయక్, విఠల్ నాయక్, రవీందర్ నాయక్, నరేష్, ప్రవీణ్, సరేందర్, బొద్దుల నాగేష్, గౌర బక్కులు, నర్సింహులు పాల్గొన్నారు.



రాజాపేట : కాంగ్రెస్ అభినందన సభలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

బాధిత కుటుంబాలకు పరామర్శ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరులో ఇటీవల మృతి చెందిన ముప్పిడి నరేష్, గుండ్లపల్లి భూపాల్, కోటగిరి బలరాములు, కేతావత్ కిషన్ కటుంబాలను మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ చీర శ్రీశైలం ఉన్నారు.

పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, షూ పంపిణీ



చౌటుప్పల్ : స్కూల్ బ్యాగులు పంపిణీ చేస్తున్న ఉపాధ్యాయులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని కుంట్లగూడెం గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో మంగళవారం స్కూల్ బ్యాగులు, పాదరక్షలు పంపిణీ చేశారు. అదే విధంగా వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దివీస్ ప్రతినిధిలు వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం రేఖల లక్ష్మీనారాయణ వారి తల్లిదండ్రులు రేకల లక్ష్మమ్మ రామయ్యల జ్ఞాపకార్థం బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చేగురి భిక్షపతి, రమాదేవి,అధ, దండెం నర్సిరెడ్డి, చేగురి నగేష్, నరహరి, చేగురి వంశీ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో మంగళవారం మాలధారులకు పాక అశోక్, కావ్య దంపతుల సౌజన్యంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు ఎన్నం శివకుమార్, బొడిగె బాబు, రేపాక జగన్, తండ వెంకటేశ్, కీర్తి సంజీవ, శెట్టి శ్రీనివాస్, చేరాల లింగస్వామి, అరవింద్, భాస్కర్, రాజు, సందీప్, మణి, మనీష్, సైదులు, శేఖర్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో అయ్యప్ప మాలధారులు ఇరుముడితో శబరికి మంగళవారం బయలుదేరారు. ఉదయం శ్రీ ఉమామహేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో మోహన్‌దాస్ గురుస్వామి ఆధ్వర్యంలో 'మహా పడి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వామి సింగిరెడ్డి కృష్ణారెడ్డి, సర్పంచ్ బీరప్ప, శ్రీశైలం, మహిపాల్‌రెడ్డి, శ్రీను, వెంకటేష్, శ్రీకాంత్, శివ, బాలకృష్ణారెడ్డి, భూపాల్, భాను పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల ఊరేగింపు

భువనగిరి రూరల్ : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను మంగళవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యకమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి, ఎంపీటీసీ ఉడుత శారద ఆంజనేయులు యా దవ్, సర్పంచ్ పిన్నం లతా రాజు, డొంకేన ప్రభాకర్, జిన్న పాండు, కుశంగల ప్రభాకర్, బాలు యా దవ్, పాముల నర్సింహ, వల్లందాస్ పరమేష్, జూ పల్లి నర్సింహ పాల్గొన్నారు. అలాగే నందనం గ్రా మం శ్రీరామ భక్తులు అక్షింతలను నాగిరెడ్డి పల్లి నుంచి నందనం వరకు పాదయాత్ర ద్వారా తీసుకుని వచ్చి ఆంజనేయ స్వామి ఆలయంలో ఉంచారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని చిల్లాపురం గ్రామంలో మంగళవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతల కలశాలను ఊరేగింపు చేరశారు.ఈ కార్యక్రమంలో తరునోజు నవీన్‌చారి, దోటి సైదులు, పెట్టుగళ్ల నర్సింహ, పాశం ప్రవీణ్‌రెడ్డి, నర్సింహ, కరుణాకర్, శేఖర్, యాదగిరి, శేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో అయోధ్య శ్రీ రాముడి అక్షింతలను మంగళవారం ఊరేగింపు చేశారు. మండలంలోని పెద్ద పర్వతాపూర్ గ్రామంలో గల శ్రీ సాయిధామం ఆశ్రమంలో దత్త పీఠాధిపతి శ్రీ రామానంద ప్రభుజీ అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు అందజేశారు.



బొమ్మలరామారం : అక్షింతల కలశాలను ఊరేగిస్తున్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో మంగళవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆయోధ్య శ్రీ రాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షింతల కలశాలను ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు బల్లా దుర్వాసులు, రుద్ర పాండురంగ శాస్త్రి, సీత పాండు, బాలరాజు, ఐలయ్య, తుమ్మ లక్ష్మీనారాయణ, జగదీశ్, వనం కృష్ణ, రామకృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లి : అక్షింతల కలశాలను ఊరేగిస్తున్న విశ్వహిందూ పరిషత్ నాయకులు

పెట్రోల్ బంక్‌ల వద్ద వాహనదారుల బారులు



భూదాన్‌పోచంపల్లి : పెట్రోల్‌బంక్ వద్ద బారులుదీరిన వాహనదారులు



తుర్కపల్లిలో..

సాక్షి నెట్‌వర్క్ : మోటారు వాహనాల చట్టంలో సవరణలను నిరసిస్తూ పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లు, ట్రక్కు డ్రైవర్లు సమ్మెకు దిగారని బంకులకు ఇంధన సరఫరా నిలిచిపోతుందని సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో మంగళవారం పెట్రోల్ బంక్‌ల వద్ద వాహనదారులు పెట్రోల్ కోసం క్యూ కట్టారు. కొన్ని పెట్రోల్ బంక్‌ల వద్ద నో స్టాక్ బోర్డులు వెలిశాయి. దీంతో బంకుల ఎదుట గంటల తరబడి క్యూలో నిల్చుని పెట్రోలు పోయించుకునేందుకు అష్టకష్టాలు పడ్డారు. కొన్ని బంకుల వద్ద వాహనదారులు బంక్ సిబ్బందికి వాగ్వాదాలు జరిగాయి. ఆయిల్ ట్యాంకర్లు ధర్నాను విరమించారని చెప్పిన వాహనదారులు పట్టించుకోకుండా తమ వాహనాల్లో ఫుల్ ట్యాంక్ పెట్రోల్, డీజిల్ కొట్టించుకున్నారు.

మంత్రి సీతక్కను కలిసిన ఉపాధ్యాయ సంఘం నాయకులు

భువనగిరి : రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంను మంగళవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పాగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇవ్వడంతో పాటు స్థానిక సంస్థల ఉపాధ్యాయులకు పంచాయతీరాజ్ వ్యవస్థలో పదోన్నతుల వ్యవస్థను రూపొందించాలని కోరారు. కలిసిన వారిలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మేరోజు బ్రహ్మచారి, రాష్ట్ర గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం నాయకులు సోమ్యానాయక్, జిల్లా అధ్యక్షుడు పాశం కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి గోట్టిముక్కుల శ్రవణ్‌కుమార్ పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.